క్లుప్తంగా

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



సంగెం : మండలంలోని మొండ్రాయి ఏరియా తెలంగాణ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు దాసరి శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కలకోట్ల యాకాంబ్రం, ఉపాధ్యక్షుడిగా జరుపుల శ్రీను, కోశాధికారి బానోత్ రవి, సభ్యులుగా కక్కెర్ల సుధాకర్, వల్లాల చంద్రమౌళి, బండి రాజ్‌కుమార్, ఎండీ.అయూబ్, దామెర నవీన్, కట్ల అశోక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

పోలీసు బలగాల కవాతు



గీసుకొండ: మండంలోని మచ్చాపూర్, హర్జ్యాతండా, నందనాయక్‌తండా, దస్రుతండా గ్రామాల్లో ఆదివారం గీసుకొండ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. స్థానిక సీఐ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎస్సైలు వెంకన్న, శ్వేత, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సత్యనారాయణ్, బీఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు



ఖానాపురం : మండలంలోని రాగంపేట శివారులో రోడ్డు పక్కన గుంత, ఖానాపురం నుంచి కొత్తూరుకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన గుంత ప్రమాదకర పరిస్థితిలో ఉంది. నిత్యం అటువైపుగా వాహనదారులు రవాణా కొనసాగిస్తుంటారు. రాత్రి వేళలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణాలకే పెనుప్రమాదం సంభవించే విధంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాద స్థలం వద్ద నివారణ మార్గం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

మద్యం స్వాధీనం

కాజీపేట: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో మద్యం తరలిస్తుండగా అరూరి నాగరాజు (29) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు తెలిపారు. సీఐ కథనం ప్రకారం చిల్పూర్ మండలం నష్కల్ గ్రామానికి చెందిన నాగరాజు.. బీర్లు, 12 క్వార్టర్ బాటిళ్లను రవాణా చేస్తుండగా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

అరూరి రమేశ్ గెలుపు పక్కా



వరంగల్: అరూరి రమేశ్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న నాయకులు



మడికొండ : ప్రచారం చేస్తున్న అరూరి రమేష్ సతీమణి కవిత, కార్పొరేటర్

వరంగల్: వర్ధన్నపేట ఎమ్మెల్యేగా అరూరి రమేశ్ మూడోసారి గెలవడం పక్కా అని స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన అన్నారు. బాలాజీనగర్, ఎస్ఆర్‌నగర్‌లలో ఆదివారం ఇంటింటా ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో అరూరిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముదుసు నరసింహ, నాయకులు కేతిరి రాజశేఖర్, స్టాలిన్, ఆసీఫ్, సత్యం, ప్రభాకర్, రమేష్, షంషు, అశోక్, సరోజన, సరిత పాల్గొన్నారు.

ముమ్మరంగా నాయకుల ప్రచారం

వర్ధన్నపేట: ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాలు ముమ్మరం చేశారు. ఆదివారం పట్టణంతో పాటు పలు గ్రామాల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించారు. వర్ధన్నపేటలో 11 డివిజన్ కౌన్సిలర్ మునిసిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు కాలనీల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.



పర్వతగిరి : యాదవ సంఘం సభ్యులను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఈగ మల్లేశం సమక్షంలో పార్టీలో చేరిక

కాజీపేట మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర బీసీఎల్ కార్యదర్శి బత్తిని రమేష్‌గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా వాణిజ్యసెల్ సంయుక్త కార్యదర్శి కటకం కుమారస్వామి బీఆర్ఎస్ నేత ఈగ మల్లేశం సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

అరూరి గెలుపునకు కృషి చేయాలి

పర్వతగిరి: వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం యాదవ సంఘం సభ్యులు కృషి చేయాలని జిల్లా యాదవ సంఘం నాయకుడు చీమల భిక్షపతి కోరారు. మండల కేంద్రంలోని యాదవ సంఘం సభ్యులను ఆదివారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అరూరి అగ్రస్థానంలో నిలిపారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్‌యాదవ్, బండి సాయిలు, మన్సుర్తి కుమారస్వామి, దొనికి కొమురయ్య, జంగా వీరమల్లు, సకినాల వెంకన్న, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో ప్రచారం

మడికొండ: అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కవిత మడికొండలోని 46వ డివిజన్‌లో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్, గోపనబోయిన రాజు, సాంబరాజు, గాండ్ల భిక్షపతి, రాసమల్ల వెంకటస్వామి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



రాయపర్తి : మాట్లాడుతున్న ఎస్సై విజయ్‌కుమార్



సంగెం: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సంగెం: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో 74వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మెట్టుపల్లి సునీల్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుండేటి లవకుమార్, మొగిలి, మెట్టుపల్లి కుమార్, అనిల్, సునీల్, బండెల రమేష్ పాల్గొన్నారు.

రాయపర్తి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేశిని విజయ్‌కుమార్ పాల్గొని భారత రాజ్యాంగం గొప్పతనంను వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో బీజేపీకి భారీ షాక్

- టికెట్ ఆశించి భంగపడ్డ అజయ్‌కుమార్
- రాజీనామా చేసినట్లు ప్రకటన..



మాట్లాడుతున్న అజయ్‌కుమార్

నెక్కొండ: నర్సంపేట బీజేపీ ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో అసంతృప్తితో ఉన్న ఆ పార్టీ బీసీ నేత గటిక అజయ్‌కుమార్ బీజేపీకి రాజీనామా చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని కారణాలతో బీఆర్ఎస్‌కు గత కొంతకాలంగా దూరంగా ఉన్నానన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ సీనియర్ నాయకుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డితో కలిసి పని చేయాలని తలిచి, పార్టీలో చేరానని తెలిపారు. బీసీ నేతను కాదని ఆంధ్ర సెటిలర్, ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. తనతోపాటు వివిధ హోదాల్లో ఉన్న 60 పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.త్వరలోనే ఏ పార్టీకి తన మద్దతు ఉంటుందో తెలపడం జరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు వడ్డె సురేష్, అనుముల ధర్మారెడ్డి, సూదనపు సారయ్య, రామా వీరస్వామి, ఇటికాల సంజీవ, దేవనబోయిన విజేందర్, మహ్మద్ పాషా, సొల్లేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

‘అభివృద్ధి ముసుగులో దోపిడీ’

నెక్కొండ : గత పదేళ్లలో అధికార పార్టీ నాయకులు అభివృద్ధి పేరుతో దోపిడీకి పాల్పడ్డారని నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి విమర్శించారు. మండలంలోని నాగారం, పెద్దకొర్పోలు, నెక్కొండ, గుండ్రపల్లి, సూరిపల్లి, చిన్నకొర్పోలు గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు అశోక్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలను వివరించాలి

నర్సంపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఖానాపురం: మండల వ్యాప్తంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిబాబు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



నెక్కొండ : ప్రచారంలో మాట్లాడుతున్న దొంతి

చెన్నారావుపేట: మండలంలోని ఉమ్మడి ఎల్లాయగూడెం, పదహారు చింతల్ తండా, మాధవనగర్, జల్లీ, లింగగిరి గ్రామాల్లో ఆదివారం దొంతి మాధవరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఉప్పరపల్లికి చెందిన అనుమాండ్ల శోభకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు అందె వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కాసాని రమేశ్‌లు అన్నారు.

ప్రశ్నించే గొంతుకకు మద్దతు పలకాలి



దుగ్గొండి: గిర్నిబావిలో బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న అశోక్

దుగ్గొండి: అసెంబ్లీలో మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ గళం మళ్లీ వినపడాలంటే ప్రశ్నించే గొంతుక పెద్దారపు రమేశ్‌కు మద్దతు పలకాలని ఎంసీపీఐ(యూ) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. గిర్నిబావిలో ఆదివారం ఆయన బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటం చేసే నాయకులు నేడు అసెంబ్లీ చాయల్లో కూడా కనబడటం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కుసుంబ బాబురావు, కన్నం వెంకన్న, ఎండీ.రాజాసాహెబ్, మల్లికార్జున్, సురేందర్, కుమారస్వామి, మమత, కోటేశ్వర్, కొమురయ్య, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

సావిత్రి గెలుపునకు కృషి చేయాలి

పర్వతగిరి: వర్ధన్నపేట ఎంసీపీఐ(యూ) అభ్యర్థి సావిత్రి కొత్తపల్లి కెమెరా గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మంద రవి పిలుపునిచ్చారు. మండలంలోని రోళ్లకల్, వడ్లకొండ, నారాయణపురం, పర్వతగిరిలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. సంధ్య, ఇస్మాయిల్, జూలూరి హిందూలలిత, ఇందు, సరిత, హేమ, లక్ష్మి, వీరలక్ష్మి, కవి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

నియంత తరహా పాలన పోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

నయీంనగర్: తెలంగాణలో ఓటమి భయంతో కేసీఆర్ అనేక వాగ్దానాలు చేస్తున్నారని, ఈక్రమంలో రాష్ట్రంలో నియంత తరహా పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన రావాలని ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి ఆకాంక్షించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నేడు కేసీఆర్ కుటుంబం ఓటమి భయంతో నైరాశ్యంలోకి వెళ్లి రోజుకో మాట, పూటకో ప్రకటన చేస్తోందని విమర్శించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రూ.వేల కోట్లు అప్పనంగా ఇస్తూ నిజమైన రైతులకు సబ్సిడీలు ఎత్తివేసి వారి నడ్డి విరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముస్లిం, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు మాట్లాడుతూ సెక్యులర్ పార్టీ కాంగ్రెస్‌కు ముస్లింలు అండగా నిలవాలని కోరారు. వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సేవాసమితి రాష్ట్ర నాయకులు చిలకమర్తి రాంరెడ్డి, బీసీ సేవాసమితి రాష్ట్ర నాయకులు వెంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అవినీతిలేని పాలన

వర్ధన్నపేట: బీజేపీతోనే అవినీతి లేని పాలన సాగుతుందని ప్రజలు గాఢంగా నమ్ముతున్నారని కొండేటి సత్యం, చీటూరి రాజు అన్నారు. వర్ధన్నపేట బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ గెలుపు కోరుతూ ఆదివారం వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే అరూరి రమేశ్ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడి నియోజకవర్గ ప్రజల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పెద్దూరి రాజ్‌కుమార్, ఐత రవికుమార్, బాల్య విక్రమ్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సాయిబాబా మందిరంలో వ్రతం

హన్మకొండ కల్చరల్: హనుమకొండలోని ఏసిషియన్ మాల్ వెనుక గల సాయిబాబా మందిరంలో ఆదివారం సాయి వ్రతం, సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఉదయం నుంచి బాబాకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి సత్య వ్రతాలు చేశారు. 150మంది దంపతులు పాల్గొని వ్రతం ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ హరగోపాల్, ధర్మకర్తలు రమేష్, సదానందం, నిమ్మల శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



వ్రతం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

టెక్స్‌టైల్ పార్క్‌లో ఉద్యోగాలు కల్పిస్తాం



ధర్మారంలో కండువా ఊపుతూ యువతలో జోష్ నింపుతున్న ధర్మారెడ్డి



మామునూరు: నమూనా ఈవీఎంతో అవగాహన కల్పిస్తున్న దామోదర్

- ధర్మారంను రెవెన్యూ మండలం చేస్తాం
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల: యువతకు రానున్న రోజుల్లో టెక్స్‌టైల్ పార్క్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మండలంలోని వెల్లంపల్లి, నడికూడ మండలంలోని మల్లక్‌పేట, వెల్లంపల్లి, కంఠాత్మకూర్, దామెర మండలంలోని పులుకుర్తి గ్రామ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి చల్లా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గీసుకొండ: తమ ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్‌ను ఎప్పుడో నిలిపివేసిందని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు చెబుతున్న కల్లబొల్లి మాటలపై విలీన గ్రామాల రైతులు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 16వ డివిజన్, ధర్మారం, 15వ డివిజన్ రెడ్డిపాలెం, గోపాల్‌రెడ్డినగర్, మొగిలిచర్లలో రోడ్‌షోలను నిర్వహించిన సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ, గోలి రాజయ్యలు ధర్మారంను రెవెన్యూ మండలం చేయాలని కోరగా ఆయన తాను గెలుపొందిన వెంటనే చేస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు సుంకరి మనీషా, ఆకులపెల్లి మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ రమేశ్, నాయకులు సుంకరి శివ, గోలి రాజయ్య, గోదాసి రాజ్‌కుమార్(చిన్న), మల్లేశం, రాజు, కొమ్ముల కిషోర్, రాజు, రాజయ్య, సాంబయ్య, సదానందం, శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండలో చల్లా జ్యోతి ప్రచారం

గీసుకొండలో చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలోని మహిళలు ఆమెకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె సమక్షంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజ్‌కుమార్, సర్పంచ్ బాబు, యాకూబ్, రాజేందర్, మహిళలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

నడికూడ: మండలంలోని పలు గ్రామాల్లో చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో యువత ఇంటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అప్పం చేరాలు, సతీష్ రావు కిషన్, రవీందర్ రావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలి

దామెర: పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మండల రైతు బంధు కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కారుగుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. దామెరను నూతన మండలంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన ఘనత చల్లా ధర్మారెడ్డిదని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గరిగె కల్పనకృష్ణమూర్తి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోలం కృపాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్, నాయకులు దామెరుప్పుల శంకర్, మేరుగు సంతోష్, సోనబోయిన కిషోర్, బోడ శ్రీను, మేరుగు సంపత్, దామెర ఆనందం పాల్గొన్నారు. ఒగ్లాపూర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెర రమేష్, పులుకుర్తిలో మండల యూత్ వింగ్ అధ్యక్షులు మెంతుల రాజు, సర్పంచ్ గోవిందు అశోక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

వసంతాపూర్‌లో..

మామునూరు: చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ఇన్‌చార్జ్ కత్తిరపెల్లి దామోదర్ కోరారు. ఈమేరకు వసంతాపురం గ్రామంలో కార్పొరేటర్ గద్దె బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సోల్తి భూమాత, నరేందర్, బొజ్జ యాదగిరి, మాటేటి సురేష్, ఊరుగొండ అశోక్, కడిదల చంద్రమౌళి, రవి, గోపి, గుండెకారి జగదీశ్వర్, నవీన్, వెంకటేష్, బొజ్జ యువరాజ్, బరిగెల సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను జీపీలు చేసింది కేసీఆరే



చెన్నారావుపేట: గజమాలతో సత్కరిస్తున్న నేతలు



నర్సంపేట : పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

- అభివృద్ధి జరగాలంటే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలి
- మంత్రి సత్యవతి రాథోడ్

చెన్నారావుపేట : తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట, అమృతండా, బోజేర్వు, పుల్లయ్యబోడు తండా, ధర్మతండా, తిమ్మరాయినిపహాడ్, జోజిపేట, అక్కల్‌చెడ, చెన్నారావుపేట, పాత మగ్దుంపురం గ్రామాల్లో మూడో విడత ప్రచారం ఆదివారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు గజమాలలతో సన్మానించారు. పుల్లయ్యబోడు తండాలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తండాలు అభివృద్ధి కావాలంటే కేసీఆర్ మరల సీఎం కావాలన్నారు. పొలంలో కూలి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ముచ్చటించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ రాయిడి రవీందర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కంది కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బానోతు పత్తినాయక్, బుర్రి తిరుపతి, తదితరులు ఉన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టాలి

నర్సంపేట: అభివృద్ధికే ప్రజలు మరోసారి పట్టం కట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఆదివారం ప్రచారర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాల బాధ్యులను ఓటు అభ్యర్థించాడు.

నల్లబెల్లి: పెద్ది గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎన్నికల ఇన్‌చార్జ్ చెట్టుపల్లి మురళీధర్ అన్నారు. నందిగామలో పెద్దిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ప్రచారం నిర్వహించారు.

ఖానాపురం: మండలంలోని పలు గ్రామాల్లో పెద్ది గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు అజహర్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనర్యాలీ చేపట్టారు. అలాగే మనుబోతులగడ్డలో సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం చేశారు.

పిల్లలతో భిక్షాటన చేయించడం నేరం



పిల్లలను అప్పగిస్తున్న ఆర్పీఎఫ్, చైల్డ్‌లైన్ సిబ్బంది

కాశిబుగ్గ: పిల్లలతో భిక్షాటన చేయించడం నేరమని వరంగల్ జిల్లా చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ రోహన్ అన్నారు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఇద్దరు పిల్లలు ఆదివారం భిక్షాటన చేస్తున్నారని 1098 చైల్డ్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు రావడంతో తాము అక్కడికి చేరుకుని ఆర్పీఎఫ్ ఏఎస్ఐ ఎంపీ.రావు సహకారంతో వారిని చేరదీసి సీడబ్ల్యూసీ ఎదుట హాజరు పరిచినట్లు తెలిపారు. అనంతరం, పిల్లల తల్లిదండ్రులను పిలిపించి పిల్లలతో భిక్షాటన చేయించొద్దని హెచ్చరించి, వారిని పాఠశాలకు పంపించాలని సూచించినట్లు చెప్పారు.